తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
05 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

○ స్వశక్తి మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మరింత పెంచాలి

○ బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘా లకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. వి హబ్ త్వరలో అందుబాటు లో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు.2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2025-26 లో 1215 కోట్ల రుణాల మిగతా6లో

## నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలి

❑ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

❑ రోడ్ల పై చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలిలి

❑ గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పాలనపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :** నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పాలనపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాలకు ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిందని, వీటిని వినియోగించుకుంటూ మిగతా6లో

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

గడప గడప ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనంసాక్షి)** వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఓటర్లకు పిలుపునిచ్చారు.బుధవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 1,7,8,9,23,28, వార్డులలో అయన గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు.సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని,వేములవాడలో మీ బిడ్డగా నేను ఎమ్మెల్యే గా ఉన్నానన్నారు.పట్టణం,రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.గతంలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ అభివృద్ధిని విస్మరించరని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను ప్రజలు పరిశీలించాలనారు.రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమన్నారు.50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నమన్నారు.

**తిప్పాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి.**

తిప్పాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తానన్నారు. వేములవాడ పట్టణానికి తిప్పాపూర్ ముక్కు లాంటిదని మనిషికి ముక్కు ఎంత అందమో వేములవాడకు తిప్పాపూర్ అలాంటిదన్నారు. గతంలో తిప్పాపూర్ బస్ స్టాండ్ తరలిస్తాం అంటే నేను మొదటగా అడ్డుకున్నానని తెలిపారు.బీజేపీ వారు కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు.ఇటీవల తిప్పాపూర్ లో రూ 1 కోటితో నూతన జంక్షన్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందన్నారు.వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.



## ఎములాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి

○ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

○కాంగ్రెస్ వద్ద నిధులు లేవు..

○ఇచ్చిన హామీలను అమలు చేయలేదు..

○బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు..

○ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలి..

○స్థానిక ఎమ్మెల్యే,పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం..

○కేంద్ర మంత్రి బండి సంజయ్..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/ వేములవాడ ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. వేములవాడ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని నాంపల్లి, తిప్పాపూర్, అంజనీ నగర్, మహంకాళి చౌరస్తా వద్ద జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఎములాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసపూరిత హామీలతో ఓట్ల కోసం మీ ముందుకు వస్తోందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నా రని, ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలని ఆయన ప్రశ్నించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని తాము కోరుకుంటుంటే.. వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ నాయకు లను బెదిరిస్తూనరని మండిపడ్డారు. ఎమ్మెల్యే బెదిరింపు లపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆయనకే వంత పాడుతున్నారన్నారు. వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తు న్నారన్నారు.నామినేషన్లు వేయకుండా ఇబ్బంది పెడుతున్నడని,3 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామని పోలీసులను అడ్డుపెట్టుకుని బెదిరిస్తున్నాడట,పోలీసులకు నేను చెబుతున్నా.... మేం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చూస్తున్నం. కాంగ్రెసోళ్ల మాటలు విని శాంతి భద్రతలను సృష్టిస్తే మీరే ఇబ్బందుల్లో పడతారన్నారు. నేను వచ్చి వేములవాడలోనే కూర్చుంటా. మీ డీజీపీ, ఎస్పీ ఇక్కడికే రావాల్సి ఉంటుంది. నా రిక్వెస్టును చేతగాని తనంగా భావిస్తే...ఏం చేయాలో మాకు తెలుసు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని హెచ్చరించారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి ఆగమశాస్త్ర సంప్రాదాయాలను పాటించ కుండా అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నరన్నారు. రాతితో కట్టాల్సిన ఆలయాన్ని సిమెంట్ కాంక్రిట్ తో కడుతున్నరన్నారు. అసలు ఏమి చేస్తున్నరో వాళ్లకే తెలవదన్నారు.మోదీ పేద కుటుంబం వచ్చారు కాబట్టే కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులిస్తున్నారు.ఎములాడకు 14,15 వ ఆర్థిక సంఘం పేరుతో రూ 16 కోట్లు ఇచ్చుమన్నారు.రూ 4 కోట్లకుపైగా ఎంపీ లాడ్స్ నిధులిచ్చనని,రూ 13 కోట్లకుపైగా అమ్రుత్ పథకం కింద నిధులిచ్చుమన్నారు. స్వనిధి కింద 4 వేల మందికి పైగా చిరు వ్యాపారులకు స్వనిధి కింద రూ6 కోట్లకు పైగా నిధులిచ్చుమన్నారు. నిధులిచ్చే,తెచ్చే బీజేపీకి ఓటేసి వేములవాడ మున్సిపాలిటీని మోదీకి అప్పగించాలన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి మోసం పోవద్దని ఈనెల 11న జరిగే పోలింగ్ లో పువ్వు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి గెలిపించండని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మీసాల చంద్రయ్య, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ,మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కేశవులు




యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 04 (జనంసాక్షి): రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ కాలనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రేషవేని కేశవులు తన పదవికి రాజీనామా చేశారు. బుధవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 26సంవత్సరాల నుండి పార్టీలో ఎనలేని కృషి చేశానని తెలిపారు. తాను 2023 తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు కోసం, ప్రతి ఎన్నికల్లో తాను ఎంతో కృషి చేశానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కాలనిలో ఉన్న ప్రథమ శ్రేణి నాయకత్వం నా పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి, అవహేళనాత్మక వాక్యలు నన్ను రాజకీయంగా ఎదగకుండా చేయాలనే జరుగుతున్న కుట్రలు తనకు ఎంతగానో తీవ్ర మనోవేదనకు గురిచేశాయన్నారు. దీంతో నేను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి, రామగుండం శాసన సభ్యులకు లెటరు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తాను ఏ పార్టీలోకి వెళ్లనని సామాజిక సేవలందిస్తానని తెలిపారు.

## 16వ డివిజన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ విస్తృత ప్రచారం



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 04 (జనంసాక్షి): కార్పోరేషన్ పరిధిలోని 8వ కాలని16వ డివిజన్లో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న కదారి స్వరూపలి ంగయ్య కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. బుధవారం డివిజన్‌లో గడప, గడపకు. ఇంటింటి ప్రచారం చేశారు. డివిజన్‌లో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకవ వస్తే పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. డివిజన్ ప్రజలను కలుసుకుని కంకికొడవలి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారి వెంట భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం. ఎల్. ప్రకాష్. భాస్కర అంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్ అభ్యర్థికి మద్దతు సమ్మయ్య



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 04 (జనంసాక్షి): నగర కార్పోరేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లి 15వ డివిజన్‌లో కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న బత్తిని స్వరూపశ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు తెలుపుతున్నట్లు బూడిద సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ భవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ...తాను గత కొన్ని యేండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో గ్రామశాఖ అధ్యక్షుడిగా పని చేసానని తెలిపారు. గ్రామంలో అనేక అభివృద్ది పనులకు సహకరించానని తెలిపారు. ఈసారి బీ-ఫారం తనకు ఇవ్వాలని పార్టీ అధినాయకత్వానికి తెలుపడం జరిగిం దని, తనను కాదని వేరే వారికి బీ-ఫారం ఇవ్వడంతో తాను మనస్థాపం చెందడం జరిగిం దన్నారు. దీంతో కాంగ్రెస్ తరుపున కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న బత్తిని స్వరూపశ్రీ నివాస్‌గౌడ్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు గుండేటి రాజేశ్, బత్తిని స్వరూప శ్రీనివాస్‌గౌడ్, సల్లావుద్దీన్, కనుకుంట్ల రాజేశ్, సదానందం, షేక్‌మైనొద్దీన్, దువ్వ శ్రీనివాస్, నవీన్‌కుమార్, నర్సయ్య, తిరుపతి, మహేష్, షబ్బీర్, మహమ్మద్ అలీ, ఆశ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని 16,18వ డివిజన్‌లలో జోరుగా ప్రచారం

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 04 (జనంసాక్షి) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 16,18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు గడ్డం భాగ్యలక్ష్మీతిరుపతి, దేవనపల్లి చక్రపాణి లు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, చేతి గుర్తుకు ఓటు వేసి 16,18వ డివిజన్ల కార్పోరేటర్లగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12,న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మద్దతుగా సిపిఐ



ముస్తాబాద్ ఫిబ్రవరి 4( జనం సాక్షి) ముస్తాబాద్ మండల కమిటీ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం పోతుగల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరై మాట్లడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పరిపాలన కొనసాగుతుంది ఈ కాలంలో ప్రైవేటీకరణలో భాగంగా బడా పెట్టుబ డిదారులైన అదా నీ అంబానీలకు దేశ సంపదను దోచుకునే విధంగా చట్టాల మార్పులు చేయడం జరిగింది కార్మిక వర్గం కొట్లాడి అనేక త్యాగాలు చేసి ఎని మిది గంటల పని విధానాన్ని కొనసాగిస్తే కార్మిక వర్గ శ్రమను దోపిడీ చేయడానికి 12 గంటలు పనిచేయాలని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని నిలువున దోపిడీ చేయడానికి అదా నీ అంబానీలకు అనుగు ణంగా చట్టాలను రూపొందించడం జరిగింది అంతేకాకుండా కార్మి కులు సమ్మె చేయకుండా పీఎఫ్ ఈఎస్ఐ యాజమాన్యం కల్పించ కుండా చట్టాలని తీసుకొచ్చారు ఇది కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయం అనేక పరిశ్రమలను అనేక ఫ్యాక్టరీలను ప్రైవేటు లకు అమ్మేసి కోట్ల మంది నిరుద్యోగత కోట్ల మంది నిరాశ రైలు అవుతున్నారు ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు కూలీలు వ్యవసాయదారులు తీవ్రమైన వ్యతిరేకతతో నిరాశతో ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా దాదాపుగా 40 కోట్ల మంది ఈ సమ్మెలో పాల్గొనబోతున్నారు ముఖ్యంగా ఉపాధి హామీల పని చేస్తున్న 12 కోట్ల మంది నిన్నకాకమున్న పశు బలంతో ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ దాని స్థానంలో జి రామ్ జి చట్టాన్ని తీసుకు రావడానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రజా ఉద్యమం మొదలైంది ఉపా ధ్యాయుల పనిచేస్తున్న కోట్లదిమంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనబోతున్నారు సమ్మె హక్కును యూనియన్ నిర్మాణపు హక్కును దేశంలో అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ఉరితాడుగా మిగిలాయి కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు ఉండ దు మాట్లాడే స్వేచ్ఛ ఉండదు కట్టు బానిసలాగా 12 గంటలు పని చేయాలనే నియంతృత్వ విధానము బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టంలో ఉన్నది ఈ చట్టాల వ్యతిరేకంగా దేశంలో ఉన్న కమ్యూని స్టులు వామపక్షాలు ప్రజాతంత్ర వాదులు అనేక ప్రజారంగా ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొనబోతా ఉన్నాయి. ఈ పెట్టుబడిదారి వ్యవస్థ ప్రధానంగా ఆదాని అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోపిడీ చేసే సాధనాలుగా పశు బలంతో మంద బలంతో మోడీ తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందదు ఈ సమావే శంలో సిపిఐ మండల నాయకుడు అన వేణి భూదన్న యాదన్న శంకరన్న మల్లయ్య బాలరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ప్రభుత్వానికి కోడ్‌లు తప్ప కార్మిక చట్టాల పట్టవు

### ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. అశోక్



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 05 (జనంసాక్షి): బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కోడ్‌లు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. అశోక్ అన్నారు. 12న జరిగే సార్వత్రిక సమ్మె విజయ వంతం చేయాలని కోరారు. అదే విధంగా బుధవారం కాంట్రాక్ట్ సెక్షన్‌ల వద్ద సమ్మె పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. లేబర్ కోడ్‌లలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి, మరో వర్గం కట్టుబడి ఉండా లని బిజెపి కోరుకుంటుందన్నారు. చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్లు వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కుపని గంటలు పెంచి కార్మిక వర్గంపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 వేల వేతనం పొందే కార్మికులు,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మి కులు కార్మికులుగా గుర్తించబడరన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీల్ వర్కర్లను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించ కుండా దూరం చేయనున్నారని విమర్శించారు. 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టరు ఆవి ష్కర ణలో సంఘ నాయకులు ఈ మేరీ, కుందారపు శారద, రాజమణి, దుర్గం లక్ష్మి ,ఎం లక్ష్మి , యు. పద్మ, ఏ. రాములు, ఏం. బాబు, కొత్త మణి. భాగ్యలక్ష్మి, రమేష్, వినోద్, కే. ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టణ ప్రగతి సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని, (జనంసాక్షి) : ఈనెల 11వ తేదీన జరగ నున్న మున్సిపల్ కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లను మంథని ఎమ్మెల్యే ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారుపాక నిహారిక నాగరాజు కు మద్దతుగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, పది లక్షల ఆరోగ్యశ్రీ తో పాటు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రగతి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ ప్రాంతాల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఆయన వెంట అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం ఆరోగ్య పరీక్షలు

పిట్లం ఫిబ్రవరి 04(జనం సాక్షి)పిట్లం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ 48 పశువులలో చూడి పరీక్షలు చేసి 78 దూడలలో నట్టల నివా రణ మందులు వేసి 67 ఆవులు మరియు గేదెలలో సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మేలు జాతి పశు సంపద అభివృద్ధి పశుగ్రాసం సాగు ప్రాముఖ్యత సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త పశువు పరిశుభ్రత దూడలలో నట్టల నివారణ వంటి విషయాలపై పోషకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప దస్తా గౌడ్ పశు వైద్య సహాయకురాలు సవిత గోపాలమిత్ర బస్వరాజ్, అహ్మద్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతులతో పెరిగిన బాధ్యత రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలి జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**పదోన్నతులతో పెరగనున్న బాధ్యత పెరుగుతాయని. రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఏఆర్ హెడ్ కానిస్టేబుళు ్లగా పదోన్నతి పొందిన శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలను అభినందించారు.స్వయంగా పదోన్నతి పట్టీలను అలంకరించిన ఎస్పీ యం. రాజేష్ చంద్రపోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిహెచ్. శ్రీధర్ మరియు ఏ. శ్రీనివాస్ రెడ్డి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భుజాలపై పదోన్నతి పట్టీలను స్వయంగా అలంకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతులు పోలీసు శాఖలో మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన వారు అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

## పెంచికల్ పేటలో పశువైద్య శిబిరం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ లో బాగంగా పశువైద్య విద్యాలయం పశువైద్య కళాశాల హైద్రాబాద్, జిల్లా కలెక్టరు, పెద్దపల్లి, పశు సంవర్ధక శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరంలో 405 పశువులకు చూలు నిర్ధారణ పరీక్షలు ,గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది. ఈ పశువైద్య శిబిరంలో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, పశువైద్యాధికారి డా. జె.అనిల్ కుమార్ ,పశువైద్య కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థులు, గ్రామ కార్యదర్శి ప్రవల్లిక, గోపాలమిత్రలు భానుచందర్, నర్సింగ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)** వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కారాం చేయాలి వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు ఇడుగొట్టి సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులు వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్, వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారుల సమస్యలపై నిరంతర పనిచేస్తున్నదని అన్నారు. దేశాన్నికి స్వాతంత్ర్య వచ్చి 70 సంవత్సరాలు దాటిన కూడ వడ్డెర సమస్యల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందం ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చేయడంలో విఫలం చెందారని. అన్నారు. గుట్టలు,క్వార్రీలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 4000 వేల సొసైటీలు ఉన్న వడ్డెర వృత్తిదారులకు నిధులు మంజూరు చేయడంలో విఫలం చేందాయని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు ఫింఛన్ల మంజూరు చేయాలని అన్నారు. వడ్డెర వృత్తిదారుల లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డె ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించిన తగ్గినంత నిధులు మంజూరు చేయాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కాల్లు,చేతులు విరిగిపోయిన వారికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాల్సిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మోతీరాం నాయక్ వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు బాలయ్య సూరి రాజా, శ్రీనివాస్, రమేష్ రవీందర్ రవి , సురేష్ , దుర్గయ్య, వెంకటేష్, ప్రణీత్, నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశాము

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**గత కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోని రామగుండం కార్పొరేషన్ గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతగానో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెలకంటి రాము విజయం కోసం ఎమ్మెల్యే తో పాటు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో డివిజన్‌లో డప్పు చప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జై కాంగ్రెస్.. జై సీఎం రేవంత్ రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు. ఇదే క్రమంలో రామగుండం కార్పొరేషన్ లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి ఫలాలను అందించామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారి ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు దళారుల పాలన చేశారన్నారు. కార్పొరేషన్ల అభివృద్ధికి సీఎంతో పాటు మంత్రులు సహకరిస్తున్నారని, ఇదే క్రమంలో అద్భుతమైన ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 38వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ం

## కోతుల బెడద లేకుండా చేయడానికి ప్రజలు సహకరించాలి

### కన్నాల సర్పంచ్ మల్క రామస్వామి

**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో కోతుల బెడదను నివారించడానికి సర్పంచ్ మల్క రామస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని కోతుల బంధనం (కోతులను పట్టుకోవడానికి ఇనుప బోనును) తయారు చేయించారు. ఆహారం కోసం ?కోతులు ఇళ్లలోకి దూరి వస్తువులను పాడు చేయడం,రైతులు సాగుచేసిన పంటలను నాశనం చేయడం, గ్రామంలో చిన్నారులు,వృద్ధులు ,ప్రజలపై దాడులు చేస్తుండటం తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఈ సమస్యకు పరిష్కారంగా సర్పంచ్ మల్క రామస్వామి ఆలోచన చేసి కోతుల బంధనం( కోతులను పట్టుకోవడానికి ఇనుప చట్రాలతో బోను) తయారు చేయించి ప్రొఫెషనల్ మంకీ క్యాచర్స్ ను పిలుపించి కోతులను బంధించి జనవాసాలకు దూరంగా ఉండే దట్టమైన అటవీ ప్రాంతాలకు సురక్షితంగా విడిచి పెట్టుటకు గ్రామ సభ నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,ప్రజలు ,యువకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు, సలహాలు అందించాలని సర్పంచ్ మల్క రామస్వామి కోరారు.



## మాజీ ఎమ్మెల్యేకు నివాళులు అర్పించిన నాయకులు



**ముత్తారం ఫిబ్రవరి 04(జనంసాక్షి)** మంథని రైతంగానికి, బడుగు బలహీనవర్గాలకు మాజీఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి చేసిన సేవలు మరువలేనివని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంతో బాధపడుతూ హైదరాబాదులో ఓ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మాజీ ఎమ్మెల్యే మృతి చెందాడు. పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు,బడుగు బలహీనవర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సేవలను అందించారని తెలిపారు. వారు మంథని ప్రజల నుండి వెళ్లిపోవడం చాలా బాధాకరమని వారికి తెలిపారు.రాంరెడ్డి ఆశయాలను కొనసాగించాలని.ఈ కార్యక్రమంలో పారుపల్లి మాజీ సర్పంచ్ నీలం రామస్వామి,ఇల్లందుల అశోక్,దాసరి రవి,పాపారావు,నాగుల గణేష్, నారెడ్ల రమేష్ తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన మారగోని విష్ణువర్ధన్ కు రూ. 1.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. విష్ణువర్ధన్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిచ్కుంద అభివృద్ధియే తన లక్ష్యం

## ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేయాలని పిలుపు

### మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట



**బిచ్కుంద ఫిబ్రవరి (జనంసాక్షి)** బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్ధియే తన లక్ష్యమని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గులాం సందాని తరపున బుధవారం నాడు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా 8వ వార్డులో ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించి వార్డులోని ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడడమే గాకుండ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, గులాం సందానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి పనుల వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, మాట కాదు పని చేసి చూపే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలని, చేతి గుర్తుకు ఓటేయాలని పిలుపు ఇచ్చారు. 11 వ తేదీన ప్రతి ఒక్కరూ బిచ్కుంద మున్సిపాలిటీ ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నిలబడి, ప్రత్యేకంగా 8 వ వార్డు ఓటర్లు గులాం సందాని గెలుపు కోసం సంపూర్ణ మద్దతు తెలపాలని వినతి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటు వేయాలి

### కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రహదారులు, పరిపాలన, ఆరోగ్యం, విద్య, పట్టణ సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక భద్రత వంటి అన్ని రంగాలు సమగ్రంగా బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథనిలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ 13 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ కండువాలు కప్పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటింటికి పథకాల అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం,మౌలిక సదుపాయాల విస్తరణ,పారదర్శక పాలనతో పాటు సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు. ప్రజల విశ్వాసం, ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి,మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేశారు. మంథని మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా" అంటూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, మేము ఇచ్చినటువంటి గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లే గాని,200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు,అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు. ఇప్పటికే మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, మంథని పట్టణం రాష్ట్రానికే రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :** సీఐటీయు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్జి వన్ లోని సివిల్, సివిక్ సెక్షన్లలో సమ్మెకు సంబందించిన బుక్ లెట్స్ విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల మీద బలవంతంగా రుద్దుతుందని అన్నారు. దీనివల్ల కార్మికుల హక్కులు పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టబడుట్టబడుతాయాని అన్నారు వెంటనే 4 లేబర్ కోడ్లు రద్దు చేసి 29 కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేబర్ కోడ్లు రద్దు కోసం పిబ్రవరి 12 న జరిగె దేశవ్యాప్త సమ్మెలో సింగరేణిలోని అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయు గోదావరిఖని పట్టణ కార్యదర్శి సారయ్య,ఆర్జీ వన్ అధ్యక్షులు ఉపేందర్, నాయకులు మధు, రాజు, రవి, రాజేందర్, సుధాకర్, కుమార్,గౌరీ, చారీ,వరలక్ష్మి, వసంత,శాంత, దీక్ష కుమారి, వినోద,స్వప్న, కోమల,రాజేశ్వారి, ప్రసాద్ తదితరులు

# తూర్ మసీద్ లో షబ్-ఏ-బరాత్

**పిట్లం ఫిబ్రవరి 04(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని తూర్ మస్జిద్‌లో మంగళవారం రాత్రి షబ్-ఏ-బరాత్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక పండితులు మౌలానా రఖిబ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ రాత్రి అత్యంత పవిత్రమైనదని, అల్లాహ్ తన భక్తుల పాపాలను క్షమించి, వారి జీవనోపాధిని నిర్ణయించే రాత్రి అని వివరించారు. ప్రతి ఒక్కరూ అల్లాహ్ కరుణ కోసం వేడుకోవాలని, ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం మౌలానా రఖిబ్ గారు ప్రత్యేక ప్రార్థన చేస్తూ.. దేశంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# బోధన్ ఏసిపి కార్యాలయాన్ని తనిఖీ చేసిన :జిల్లా పోలీస్ కమిషనర్



**బోధన్, ఫిబ్రవరి 4 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని బోధన్ డివిజనల్ పోలీసు కార్యాలయాన్ని బుధవారం జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ లో సిబ్బందికి కనీస వసతులు కల్పించే విధంగా చూడాలని, కార్యాలయంలోని రికార్డులు, అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులపై విపులంగా తనిఖీలు చేసి ప్రతీ కేసుకి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసి నాణ్యమైన ధర్యాప్తు చేయాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని , ప్రతీ ధరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ఫిర్యాదుదారునికి ఒక కాపీ ఇచ్చి సంతకము తీసుకోవాలని, సంబంధిత రిజిస్టర్లో కూడా నమోదు చేయాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ అవగాహన పాఠశాలలు మరియు కళాశాలలలో సోషల్ మీడియా ద్వారా అవగాహన నిర్వహించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలు తీర్చేవిధంగా పనిచేయాలని, సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయం బలపర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియత్రణకు ప్రధాన ప్రదేశాల్లో నిరంతరం నిర్వహించాలని, రోడ్ ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యువతలో ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సబ్ డివిజన్ లోని అన్నీ పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఎప్పుడు హెడ్ క్వార్టర్స్ యందు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని , ప్రతీ 6 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని, ద్విచక్రవాహణం నడిపే సమయంలో హెల్మేటు తప్పనిసరిగ్గా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి పి. శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకట్ నారాయణ, బోధన్ రూరల్ సి.ఐ డి. విజయ్ బాబు , రుద్రూర్ సిఐ ఆర్. కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

### ప్రముఖ న్యాయవాది ఉమా మహేష్



**జనం సాక్షి జగిత్యాల (ఫిబ్రవరి 4) :**కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ ప్రగతిశీల న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు.ఈ సంద ర్భంగా ప్రగతిశీల న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... చేవెళ్ల న్యాయ స్థానంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న ను కొందరు దుండగులు హత్య చేయటం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేయాలని , దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా న్యాయవాది కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం రాష్ట వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు .ప్రతి రోజు ఎక్కడో ఒక చోట న్యాయవాదులపై భౌతిక దాడులు, హత్యలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని అన్నారు. త్వరలో పెద్ద ఎత్తున రాష్ట వ్యాప్తంగా న్యాయవాదులతో కలిసి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ ఉద్యమం చేస్తామని తెలిపారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ కేంద్ర, రాష్ట ప్రభుత్వాలను ప్రముఖ న్యాయవాది ఉమా మహేష్ డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీపై ఏపీడి

# సమీక్ష

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్ లో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై, కూలీల నమోదుపై మంథని డివిజన్ కు సంబంధించిన కమాన్ పూర్, రామగిరి , ముత్తారం, మంథని సంబంధించిన క్షేత్ర సహాయకుల, సాంకేతిక సహాయకులకు ఏపీ డి సత్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోటేష్, గట్టయ్య తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# బోధన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పోరెడ్డి గంగాధర్



## ప్రధాన కార్యదర్శిగా జొన్నల నరేందర్ రెడ్డి

**బోధన్, ఫిబ్రవరి 4 ( జనంసాక్షి ) :** బోధన్ మండల సర్పంచుల సంఘం ఫోరం అధ్యక్షునిగా బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్పంచుల సమావేశంలో మండలంలోని సర్పంచులు హాజరయ్యారు. ఈ మేరకు బోధన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఆమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, కోశాధికారిగా భూలక్ష్మి క్యాంప్ సర్పంచ్ బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, సహాయ కార్యదర్శిగా సంగం గ్రామ సర్పంచ్ షేక్ ఆరిఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా సర్పంచులు కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నట్లు నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా బోధన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోరెడ్డి గంగాధర్ మాట్లాడుతూ, మండలంలోని సర్పంచులు తనపై నమ్మకం ఉంచి మండల ఫోరం అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అయితే బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సమస్యల పరిష్కారంకు ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు. సర్పంచులు ఎలాంటి బేషజాలకు వెళ్లకుండా గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని బోధన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోరెడ్డి గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బెల్లిడిగే శోభారాణి పద్మాకర్, వినోద్ కుమార్, గోనె అమూల్య మహేష్, అశోక్, ఇస్మాయిల్ ఖాన్, దేవిదాస్ గౌడ్, సయ్యద్ అహ్మద్, ఎనకుంచే శకుంతల నాగనాథ్ పటేల్, బోయి ప్రశాంతి తిర్మల్, కర్లం కళావతి, గైని వెంకటేష్, లక్ష్మీబాయి నారాయణ, డోలే సాయికుమార్, కన్నేకర్ గంగాసాగర్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మాజీ సర్పంచ్ జయంతి వేడుకలు



**ముత్తారం ఫిబ్రవరి 04(జనంసాక్షి)**ఓడేడ్ గ్రామ మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి పేదల ఆశాజ్యోతి అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి అన్నారు.బుధవారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో మాజీ సర్పంచ్విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కీర్తిశేషులు ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ గా ఉన్న సమయంలో పేదల సంక్షేమం కోసం అనేక సేవలను అందించారని గ్రామాభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోరాజేష్ రెడ్డి, పొన్నం మధుకర్ రెడ్డి,పారుపల్లి మాజీ సర్పంచ్ నీలం రామస్వామి,ఇల్లందుల అశోక్,దాసరి రవి,పాపారావు, నాగుల గణేష్, నారెడ్ల రమేష్ తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు సర్పంచ్ ఫిర్యాదు



**వీణవంక ఫిబ్రవరి 04 (జనం సాక్షి)** వీణవంక ఇటీవల జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో తనను కొబ్బరికాయ కొట్టనీయకుండా అడ్డుకొని, అవమానించారని వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన రాష్ట్ర ఎస్సి కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.ఇటీవల జరిగిన మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతరలో గద్దెల వద్దకు వెళ్ళగా కొబ్బరికాయ కొట్టనీయకుండా,అవమానకరంగా ప్రవర్తించారని,అత్యంత దురదృష్టకర మనీ అన్నారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని,ఒక మహిళ సర్పంచ్ కు కించపరచారన్నారు.సర్పంచును ఆలయ దర్శనం చేయకుండా హుజూరాబాద్ ఏసీపీ మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇతర పోలీసులు అడ్డుకోవడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు కోరారు.సర్పంచ్,ఉప సర్పంచ్ తోపాటు గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ మరమ్మత్తు పనుల పరిశీలన



**ముత్తారం ఫిబ్రవరి 04 (జనంసాక్షి)** ముత్తారం మండలం అడవిశ్రీ రాంపూర్ పలు వార్డు లలో గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పైప్ లైన్ మరమత్తు పనులను సర్పంచ్ బొంతల అన్నపూర్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో పైపులైన్ లీకేజీలు లేకుండా గ్రామ పంచాయితీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాల నిన్నారు. గామంలో ప్రజలకు తాగునీటిని అందించే నల్ల నీటి పైపులైన్ లలో ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా సిబ్బంది జాగ్రత్త పడాలన్నారు.పైపులైను లీకేజీలు ఉంటే నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. ఎక్కడైనా పైపు లైన్ లీకేజీలు ఉంటేతక్షణమేమరమత్తులుచేయాలనిసిబ్బందికి సూచించారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధిలో వెనుకబడిపోయిన మంథని పట్టణ అభివృద్ధిపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బుధవారం మంథని క్రీడా మైదానంలో వాకర్స్‌తో కలిసి కాసేపు ముచ్చటించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పరిచయం చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. మోసపోతే గోసపడుతామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఓటు వేసే ముందు అభివృద్ధిని ఆలోచించాలని ఆయన సూచించారు. ఆయా వార్డుల్లో పోటీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి ఆదరించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆదర్శవంతునికి ఆత్మీయ సన్మానం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**తమ గ్రామానికి ఎన్నో సందర్భంలలో తన విశిష్ట సేవలందించిన నాగెల్ల దేవానంద్ కు తమ గ్రామ నూతన కమిటి మరియు గ్రామ పెద్దలు ఆత్మీయంగా సన్మానించి తమ అభిమానాన్ని తెలిపారు. కొండాపూర్ గ్రామానికి చెందిన నాగెల్ల దేవానంద్ గత కొన్ని దశాబ్దాలుగా ముంబాయిలో ఉంటున్నారు. అయితే తమ గ్రామాన్ని మరవకుండా తమ గ్రామంలో ఏ అభివృద్ధి పనులైనా అలాగే సమస్య వచ్చినా వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు స్కూల్లు , దేవాలయాల నిర్మాణం , సి.సి కెమరాల ఏర్పాటు, వైకుంఠ రథం ఏర్పాటు, అన్నింటికి మించి నీటి సమస్యను తీర్చి ఆ ఊరి ప్రజల మనస్సులలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. గత రెండు రోజుల క్రిందట తన వ్యక్తిగత పనుల నిమిత్తం తన స్వగ్రామం వచ్చిన నాగెల్ల దేవానంద్ గారిని నూతన సర్పంచ్ పెంద్యాల మహేందర్ రెడ్డి ఉపసర్పంచ్ ఎక్కల్ దేవి పర్శరాములు మరియు ఇతర వార్డు మెంబర్లు మరియు మాజి సర్పంచ్ మామిండ్ల లక్ష్మన్, మాజి ఎంపిటీసి అంజలీకరుణాకర్ , గ్రామ పెద్దలు పెంద్యాల నారాయణ రెడ్డి, ఇందెల తన ఇంటికి వెళ్లి శాలువ కప్పి సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ పెంద్యాల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నాగెల్ల దేవానంద్ లాంటి సమాజ సేవకులు మాలాంటి యువతకు ఆదర్శం అని తన సేవలను కొనియాడుతూ ఇకపై కూడా మీ సేవలు మన ఊరికి ఇలాగే అందించి మాలాంటి యువకులకు మార్గదర్శి కావాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో మంద గ్రామ పెద్దలు యువకులు మేధావులు రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పురపోరులో కాంగ్రెస్ పార్టీ గెలుపే

## లక్ష్యంగా పని చేయాలి :మందర్న రవి



**బోధన్, ఫిబ్రవరి 4 ( జనంసాక్షి ) :** బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బోధన్, సాలూర మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొనాలని మండల అధ్యక్షులు మందర్న రవి కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఇదే విషయాన్ని పుర ఎన్నికలలో ఇంటింటికి చాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని విషయాన్ని పుర ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. బోధన్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మందర్న రవి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్, అల్లే రమేష్, మాజీ డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, అశోక్, ఏంఎన్ గౌడ్, అనిల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగుల రాజుగౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎడపల్లి, ఫిబ్రవరి 4 ( జనంసాక్షి ) :** జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ సెక్రటరీ, ఎడపల్లి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రాజు గౌడ్ ను బుధవారం ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అతి చిన్న వయసులోనే సర్పంచుగా గెలవడంతో పాటు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా, జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం నాగుల రాజు గౌడ్ పనితీరుకు నిదర్శనమన్నారు. ముమ్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యెంబ మోహన్, షేక్ తాహెర్, సయ్యద్ అశ్వక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రంజిత్, గ్రామ కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జీడికే.11వ గనిపై ఐఎన్టియుసి గేట్ మీటింగ్

**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి ఆర్జీవన్ పరిధి జీడికే.11వ గనిలో ఐ ఎన్ టి యు సి బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆర్ జీ.వన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గుర్తింపు సంఘం గెలిచి రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిస్తుండగా ఇంతవరకు కార్మికులకు సంబంధించి ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదని, మెడికల్ బోర్డు కూడా పునరుద్ధరించలేకపోయారని, గుర్తింపు సంఘాని గా పూర్తిగా విఫలమయ్యారని వారు తెలియజేశారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు వివరించామని ఎన్నికల కోడ్ ఉన్నందువలన మెడికల్ బోర్డు తిరిగి మెడికల్ బోర్డు పునరుద్ధీస్తామని , ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్ ఆర్ జి.ఎ వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రీజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్,డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, సాగర్ బ్రాంచి సెక్రటరీ ఎద్దులాపురం శ్రీనివాస్, సెక్రటరీలు వెంకటేశ్వర్లు నయిం , మమత, సంపత్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం గ్రామాలలో ప్రభుత్వ పాలన జరగాలి

✧ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ✧ రోడ్ల పై చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలి

✧ గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పాలనపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





గ్రామాలలో పారిశుధ్యం పనులు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో రోడ్ల పై ఎట్టి పరిస్థితుల్లో చెత్త, ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.ప్రతి గ్రామం ఎంట్రన్స్ లో చెత్త కనిపిస్తుందని, ఈ పరిస్థితిలో వెంటనే మార్పు రావాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల ను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ చెత్త సేకరణ జరగాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బయట ఎక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, సేగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అన్నారు.గ్రామాలలో ఎక్కడ రోడ్ల పై నీరు నిల్వ ఉండడానికి వీలు లేదని, రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసే వారిపై జరిమానాలు విధించాలని, వేసిన జరిమానాలు వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రస్తుత సంవత్సరం జీరో డెంగ్యూ కేసులు లక్ష్యంగా గ్రామాలు పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యా సంస్థలకు ప్రతిరోజు పంచాయతీ సిబ్బంది వెళ్లి చెత్త సేకరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో పూర్తిస్థాయిలో విద్యుత్ స్తంభాల వద్ద మూడవ వైర్ పనులు పూర్తి కావాలని, ఎక్కడ కూడా పగలు లైట్ వెలగడానికి వీలులేదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీ లలో భవన నిర్మాణాలు, లేఔట్ లకు అనుమతులు నిబంధనల ప్రకారం జారీ కావాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా నిర్మాణాలు చేపడితే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఒత్తిడులను పట్టించుకోవద్దని, నిబంధనలకు విరుద్ధంగా ఒక్క అనుమతి కూడా జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.పంచాయతీ జారీ చేసిన అనుమతులకు అతిక్రమిస్తూ నిర్మాణాలు జరిగితే వెంటనే వాటిని తొలగించాలని అన్నారు. లేఔట్ అనుమతులను సకాలంలో డిస్పోజ్ చేయాలని, నిబంధనలు పాటించని పక్షంలో వెంటనే తిరస్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శుల ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు సంబంధిత కార్యదర్శులు ఎదుర్కొంటారని కలెక్టర్ హెచ్చరించారు.రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా మిషన్ భగీరథ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆపద సమయాల్లో మిషన్ భగీరథకు ప్రత్యామ్నాయంగా గ్రామాలలో అందుబాటులో ఉన్న బోర్ వెల్స్, మోటార్ల నుంచి త్రాగునీటి సరఫరాకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు.మిషన్ భగీరథ త్రాగునీటి లీకేజీల ద్వారా వృథాగా రోడ్డుపై నీరు వెళ్తుంది అనే వార్తలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్వాడి లలో త్రాగునీటి నాణ్యతను వారానికి ఒకసారి పరిశీలించాలని, అవసరమైన చోట అందుబాటులో ఉన్న నిధులతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కొంత మంది లబ్ధిదారులు పలు మార్లు ఫాలో అప్ చేసినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని, అలసత్వం చేస్తున్న లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన పక్షంలో రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ఆధారంగా వారికి బిల్లులు వచ్చే విధంగా ఎప్పటికప్పుడు వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు ,డి. ఎల్.పి.ఓ. దేవకీ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

❑ స్వశక్తి మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మరింత పెంచాలి

❑ బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. వి హబ్ త్వరలో అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు.2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2025-26 లో 1215 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్ల, స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు. చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని, మరో 37 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో

# బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్ల, స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు. చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని, మరో 37 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామని అన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు

❑ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

❑ మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**



మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు.నామినేషన్ల ఉపసంహారణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు.పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మరొకసారి అవకాశం ఇస్తే వార్డుని

# మరింత అభివృద్ధి చేస్తాం

❑ 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇల్లెందుల రజని-కృష్ణమూర్తి

**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**

పెద్దపల్లి మున్సిపాలిటీ 29వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఇల్లెందుల రజని- కృష్ణమూర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చేతి గుర్తుకు ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు సహాయ సహకారంతో అన్ని విధాలుగా వార్డును అభివృద్ధి చేస్తామని మరొకసారి అవకాశం ఇస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. వారితో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తా

- కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ కోసం ప్రత్యేక ట్రాక్ నిర్మాణం
- వ్యాయామం కోసం ప్రత్యేక జిమ్
- గ్రౌండ్ లో స్పెషల్ డ్రైనేజీ సిస్టం
- పురాతన భవనం పూర్తి గ్రౌండ్ ను వెడల్పు చేస్తా
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్ కు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ వాకర్స్ కోసం గ్రౌండ్లో ట్రాక్ నిర్మాణం చేపడతామని తెలిపారు. పాత గదులను కూల్చివేసి గ్రౌండ్ను వెడల్పు చేస్తామని చెప్పారు. గ్రౌండ్లో డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తామని వివరించారు. వ్యాయామ కోసం ప్రత్యేక జిమ్ తో పాటు ఇన్స్ట్రుమెంట్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాను చదివిన కాలేజీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఇది తన అదృష్టమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైస్కూల్ కు కొత్త భవనం నిర్మిస్తున్నట్లు వివరించారు. సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో రూ.20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి రూ.4 కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు రూ. 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఐల రమేష్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్,మంద శ్రీనివాస్, బూడిద స్వామి, పల్ల సురేష్, దున్నపోతుల రాజయ్య,సుమన్, కొమురవెల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతర పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఏర్పాట్లపై వేములవాడ ఏఎస్పి సమీక్ష

**వేములవాడ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను వేములవాడ ఏ ఎస్ పి రుత్విక్ సాయి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్లేస్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ ప్రదేశాల్లో పరిశీలించారు. అనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయంలో శివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఎస్ పి తో పాటుఆలయ ఈవో ఎల్. రమాదేవి ,ఈఈ రాజేష్ ,వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ ,ఆలయానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఏ ఎస్ పి రుత్విక్ సాయి ఐపీఎస్ అధికారులకు సూచించారు.

## రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

- క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్



**వేములవాడ (జనంసాక్షి):**
కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 04,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాదు వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు బుధవారం 135 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ సుజాత, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సాబేరా బేగం, మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల యువతుల వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తు ఎంతో ఆదుకుంటుంద న్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులు వస్తాయన్నారు. ఇట్టి చెక్కులను అందుకున్న లబ్దిదారులు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల మండల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్, బిజేపి నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి గెలిపించండి

**21 వ వార్డు ఇన్చార్జి తన్నీరు బాపు రావు**

**ముస్తాబాద్ ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**
సిరిసిల్ల జిల్లా కేంద్రం రూపు రేఖలు మార్చి అభివృద్ధిలో 21వ వార్డు ఇంచార్ తన్నీరు బాపురావు పేర్కొన్నారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఎలుక వెంకటేశం భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు 21,వ వార్డు అభ్యర్థి ఎలుక వెంకటేశం భారీ మెజార్టీతో గెలుస్తున్నట్లు ఇన్చార్జి తన్నేరు బాబురావు ప్రచారంలో అందించులో కొనసాగుతుంది అన్నారు. 21 వ వార్డు ప్రజలు కేటీఆర్ అభివృద్ధిని చూసి ఓటేస్తామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.

## మొబైల్ ఫోన్ను వెతికి బాధితునికి అప్పగించిన బ్లూ కోట్ పోలీసులు

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 04,(జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన దీటి నర్సయ్య అను వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా బుధవారం బ్లూకోర్టు పోలీసులు అట్టి మొబైల్ ఫోన్ను గుర్తించి స్వాధీనం చేసుకోగా బాధితునికి ఎస్ఐ రాహుల్రెడ్డి బుధవారం అప్పగించారు. నర్సయ్య ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్కు రాగా అట్టి మొబైల్ ఫోన్ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లోకేషన్ ట్రేస్చేసి అక్కడికి వెళ్లి బ్లూకోట్ కానిస్టేబుల్ సాయి విహర్, హోంగార్డు శంకర్లు అక్కపల్లి గ్రామశివారులో గుర్తించి ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాహుల్రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ పోగట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని అన్నారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.





## ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరు నెలల లోపే మూడు చక్రాల స్కూటీ

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 04, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆంగ వికలాంగుడు మెడిశెట్టి రాజశేఖర్ ప్రజాపానలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరునెలల లోపే మూడు చక్రాల వాహనం బుధవారం రావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరు నెలల లోపే మూడు చక్రాల స్కూటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేసిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



# 14వ వార్డులో గుర్రాల స్వప్న శ్రీనివాస్ ప్రచారం

○ మరోసారి ఆశీర్వదించండి ప్రజలకు రుణపడి ఉంటా
○ గతంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసాం

సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :
ఈ మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై పోటీ చేస్తున్న తమను మరొకసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ బుధవారం ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్గా 14వ వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరొకసారి తాము చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే 14వ వార్డు అన్ని వర్గాల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, 24 గంటలు ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉండి సేవ చేస్తానని స్పష్టం చేశారు. 14వ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దడమే కాకుండా కనీస సౌకర్యాలు కల్పిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటామన్నారు. 14 వ వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు మంచినీటి సరఫరా పారిశుద్ధ్యం, విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తామని, ఉన్నతమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి 14 వ వార్డును జిల్లాలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిర్విరామంగా కృషి చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు అన్ని వర్గాల ఓటర్,దేవుళ్ళను గుర్రాల స్వప్న శ్రీనివాస్ కోరారు.

# బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

○ నెల రోజుల లోపు చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
○ సుల్తానాబాద్ పెద్దపల్లిలో పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :
బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణాలలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలో బుద్ధి మాంద్యం పిల్లలకు ఏర్పాటు చేసిన పాఠశాల, చిల్డ్రన్ హోమ్, వృద్ధాశ్రమం, ఔషధ గోడౌన్, పెద్దపల్లి పట్టణంలోని చిల్డ్రన్ హోమ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుద్ధి మంద్యం పిల్లలకు ఏర్పాటుచేసిన పాఠశాలలో వారి అభివృద్ధి చెందుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.పిల్లలకు అవసరమైన ఫిజియోథెరపీ సేవలు పూర్తి స్థాయిలో అందించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఫిజియోథెరపిస్ట్ సేవలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎదుగుదల సరిగ్గా లేని పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డును వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమం కు సరఫరా చేసిన వస్తువులను తనిఖీ చేసి త్వరగా వృద్ధాశ్రమం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు నెల రోజులలో పూర్తి కాని పక్షంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం గట్టేపల్లి లోని ఎం.పీ.పీ.ఎస్.పాఠశాల ను సందర్శించి విద్యార్థుల హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔషధ గోడౌన్ లో మెడిసిన్ స్టాక్ కట్టుదిట్టంగా మెయింటైన్ చేయాలని అన్నారు.పెద్దపల్లి చిల్డ్రన్ హోమ్ లో కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందుతున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# గాజుల రాజమల్లు నిషాద్ రఫీక్,గెలిస్తే మరింత అభివృద్ధి

మహిళలుప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి
బిఆర్ఎస్ పాలనలో కార్యాలయాలన్ని తరలిపోయాయి
ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేవి జయ రమణారావు



సుల్తానాబాద్ ,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :
మున్సిపల్ ఎన్నికల్లో రెండోవార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాజుల రాజమల్లు, మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నిషాద్ రఫికుల చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మంగళ వారం, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ వార్డు మూడో వార్డులలో ఎమ్మెల్యే విజయరామరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, జరిగిన ప్రచారంలో మాట్లాడుతూ, గత బి ఆర్ఎస్ ప్రభుత్వం సుల్తానాబాద్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తే తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఈ కార్యాలయాలను తీసుకువచ్చానని స్పష్టం చేశారు. మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని సీ సీ రోడ్లతో కోట్లాది రూపాయల ఖర్చుతో అభివృద్ధి చేశామని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు కట్టను 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తామని, ఐబీ నాలుగు కోట్లతో నూతనంగా చేస్తానని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే 20 కోట్లతో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. 18 కోట్లతో అమృత్ పైపులైను వేసి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం మీ అందరికీ అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రెండవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గాజుల రాజమల్లు, మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నిషాద్ రఫీక్ తో పాటు, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు.

# ఐదవ వార్డు ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

○ సేవ చేసే కుటుంబం మాది- అన్ని వర్గాలకు ఆపదలో ఉంటున్నాం ○ ఐదవ వార్డు ప్రజలకు రుణపడి ఉంటా ○ కల్మషం లేని వ్యక్తిత్వం కుటుంబం మాది ○ రాజకీయ అవసరాల కోసం కాదు ప్రజా సేవ కోసం!!! - మరొకసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తాం ○ ఐదవ వార్డు కౌన్సిలర్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి



సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :
ఈ మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మమ్మల్ని అన్ని వర్గాల ప్రజలు మరొకసారి ఆశీర్వదించి కారు గుర్తుపై భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐదవ వార్డు ప్రజలకు జీవితాంతం సేవ చేసే భాగ్యం కలుగుతుందని, రాజకీయాల కోసం కాకుండా సేవ చేయాలనే దృక్పథంతో మరొకసారి మీ ముందుకు వస్తున్నామని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఐదవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి ప్రజలను వేడుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో భాగంగా ఐదో వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి బుధవారం 5వ వార్డులో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి గుణపతి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మేము రాజకీయాల కోసం ఏనాడు పరితపించలేదని, డబ్బు సంపాదించాలన్న అపేక్ష అంతకన్నా లేదని, మొదట నుండి మా కుటుంబం ప్రజాసేవకే అంకితమని, ఎలాంటికల్మషం లేకుండా, ఐదవ వార్డు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో తిరిగి రెండవసారి పోటీ చేస్తున్నామని, మరొకసారి మమ్మల్ని ఆశీర్వదించి, దీవించి, కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అన్ని వర్గాల 5వ వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని పారుపల్లి గుణపతి జ్ఞానేశ్వరి తన ఆశాభావాలను వ్యక్తం చేశారు. నేటి రాజకీయాల లో ఏదో ఒక రకంగా అవినీతికి పాల్పడి డబ్బు సంపాదించాలని రాజకీయాలలోకి వచ్చే కుటుంబం మాది కాదని, మొదటి నుండి అట్టడుగు బడుగు బలహీన వర్గాల క్షేమం కోసం పాటుపడుతున్నామని, డబ్బు సంపాదించి రాజకీయ లబ్ధి పొందాల అన్న లక్ష్యం ఏమాత్రం లేదని, నిస్వార్థంగా సేవ చేసి ప్రజలకు ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవాలన్న తపనతో తిరిగి ఐదవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నామని పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి స్పష్టం చేశారు. ఐదవ వార్డు ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి ఆత్మ విమర్శలు చేసుకొని మరొకసారి మమ్మల్ని దీవించి ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటామని పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి కోరారు. ఐదవ వార్డు ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా సేవలందించి వార్డులో అన్ని వసతులు కల్పించామని, సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు పారిశుద్ధ్యం త్రాగునీరు విద్య వైద్యం తో పాటు కనీస వసతులపై దృష్టి సారించామని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా మా కుటుంబం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామన్న భావనతో తిరిగి మరొకసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని, 5వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పారుపల్లి జ్ఞానేశ్వరి గణపతి కోరారు.

# గడప గడపకు ప్రచారంలో పద్మ అబ్బయ్య

○ఎమ్మెల్యే విజయ రమణారావు ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నా ఒక్కసారి అవకాశం ఇవ్వండి ○ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్



సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వేగోళం పద్మ అభయ గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం,14వ వార్డు లో పద్మ అబ్బయ్య గౌడ్ గడప గడపకి ప్రచారం చేస్తూ, గత పాలకుల కారణంగా 14వ వార్డు అభివృద్ధి కాలేదన్నారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని నాయకులు మనకి అవసరమా అని ప్రశ్నించారు. మన ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు, 200యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం ప్రజలకు నచ్చే సంక్షేమ,పథకాలతో వస్తున్నామని, పూసాల ప్ర జలకు ఎలాంటి సమయంలో నైనా, అందుబాటులో ఉండే వాడినని, పూసాల స్మశాన వాటిక, దారిలో స్తంభాలు విద్యుత్ లైట్లు కరెంట్ మీటర్ పెట్టించడం జరిగిందన్నారు. 14వ వార్డులో కరెంట్ సరఫరా సరిగ్గా లేదని కరెంట్ బుడ్డిలు ఏర్పాటు చేయడం జరిగిందని, స్తంభాలు వేయించడం జరిగిందన్నారు. ప్రతి వాడకి సిసి రోడ్డులు డ్రైనేజీలు వీధి దీపాలతో వార్డు కాలనీ అభివృద్ధి పథంలో నడిపించి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు పింఛన్లు అన్ని రకాల సమస్యలను నెరవేరుస్తామని పద్మ అబ్బయ్య గౌడ్ తెలిపారు.

# కొండాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంపు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో కీర్తిశేషులు.శ్రీమతి మార్వాడి గంగవ్వ జ్ఞాపికార్థం ఉచిత మెడికల్ క్యాంప్.ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యానికి మించిన సంపద లేదు కాబట్టి ఉచిత వైద్యానికి దూరంలో ఉన్న గ్రామానికి వైద్య సేవ అందించడానికి శ్రీ బొత్త వెంకట మల్లయ్య జేవీసీ చైర్మన్ గారు తన అక్క మార్వాడి గంగవ్వ జ్ఞాపకార్థంగా ద్వారక సంస్థ స్వచ్ఛంద సంస్థ తరపున మెగా హెల్త్ క్యాంప్ మార్వాడి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మరియు శ్రీ బొత్త వెంకట మల్లయ్య గారి 71వ జన్మదిన వేడుకలు ఘనంగా గ్రామ ప్రజల మధ్య నిర్వహించడం జరిగింది.ఈ మెగా వైద్య శిబిరంలో 300 మంది గ్రామస్తులకు ఉచిత కన్సల్టేషన్, బిపి,షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరిగింది .ఇలా ఈ సామాజిక సేవలో గ్రామస్తులందరూ ఆనందంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ద్వారక సంస్థ ప్రెసిడెంట్ మార్వాడి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ద్వారకా సంస్థ సేవలు గ్రామ,గ్రామాన అందరికి అందుబాటులో ఉంటుందని సంస్థ గొప్పదనాన్ని తెలియచేస్తూ గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ బొమ్మెల్ల అనిల్ మాట్లాడడం జరిగింది.గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య క్యాంపు కొండాపూర్ గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడిందని ఇకముందు కూడా శ్రీ కొత్త వెంకట మల్లయ్య మరియు మార్వాడి సుదర్శన్ మార్వాడి ఉదయ్ కిరణ్ తమ సేవలు కొండాపూర్ గ్రామానికి అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వర రెడ్డి ముస్తాబాద్ ముస్తాబాద్ సర్పంచ్ మాట్లాడుతూవెంకట మల్లయ్య గారు తమకు ఆదర్శనీయుడు అని , తన నలుగురు కుమార్తెలను టీచర్లను చేయడంతో పాటు సమాజంలో ఉన్న ఎంతోమందికి విద్య, చైతన్యం ,ఆర్థిక సహాయం అందించారని కొనియాడారు. మరి ముఖ్యంగా ఈ శిబిరం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొత్త వెంకట మల్లయ్య గారి కుమార్తె అమరేశ్వరి మాట్లాడుతూ మా నాన్నగారు సమాజసేవ లో నిస్వార్థ సేవ చేసి ఎంతోమందికి ఆదర్శనీయుడు ,స్ఫూర్తి అని తెలియచేసారు.సమాజ సేవలో మేము సైతం ముందు వరుసలో ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మర్వాడీ గంగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో భార్య వెంకటలక్ష్మి, అల్లుడుమార్వాడి సుదర్శన్, కూతుర్లు కన్యకా, పరమేశ్వరి,అమరేశ్వరి, అరుణ వెంకట,కరుణ వెంకట,మనవళ్లు మార్వాడి ఆనంద్ ,చక్రవర్తి మార్వాడి ఉదయ్ కిరణ్ మార్వాడి ప్రజ్వల్ రావ్ మనుమరాలు అశ్విని, గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి,ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్లు,మార్వాడీ గంగరాజు,ప్రశాంత్,నాగిళ్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు .

## పని ప్రదేశాలల్లో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం కమిటీలు ఏర్పాటు చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**

పని ప్రదేశాలల్లో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలల్లో పని చేస్తున్నటువంటి మహిళల పై పని ప్రదేశాలల్లో లైంగిక వేదింపుల నివారణ కొరకు 10 మంది మహిళలు అంతకు మించి పని చేస్తున్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలల్లో చట్ట ప్రకారం కమిటీలు ఏర్పాటు చేయాలని ,పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేదింపుల నిరోధక చట్టం- 2013 ప్రకారం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసి అట్టి కమిటీ సభ్యుల పేర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ హెచ్ టి టిపి ://సి బాక్స్. టీజీ డబ్ల్యూ డి సి డబ్ల్యూ .ఇన్ నందు నమోదు చేసి ఫిబ్రవరి 20 లోగా కమిటీలు ఏర్పాటు చేయాలని. లేనియెడల సంబంధిత అధికారికి, సంస్థ యాజమాన్యానికి చట్ట ప్రకారం జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎనిమిదవ వార్డు బిజెపి కౌన్సిలర్ గా

# మచ్చ నారాయణ ను గెలిపిద్దాం




**జగిత్యాల జిల్లా క్రైమ్ 3 జనంసాక్షి**

జగిత్యాల జిల్లాలోని రైకల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 8 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా మచ్చ నారాయణ గెలిపించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఓ ప్రకటనలో కోరారు. గతంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా, రాయికల్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలందించడంతోపాటు రాయికల్ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. అభివృద్ధిలో భాగంగా మొదట తన సొంత భవనాన్ని కూల్చివేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచి రోడ్డు పనులను విస్తరించడంలో ముందంజలో ఉన్నారు. పలువురి వ్యాపారవేత్తలు, మండల ప్రజలు ప్రశంసలు పొందారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత మాజీ సర్పంచుల కొరకై ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయో అదే విధంగా సర్పంచ్లకు పెన్షన్ తదితర సేవలు అందాలని రాష్ట్రస్థాయిలో పోరాడిన వ్యక్తిగా మచ్చ నారాయణ ముందున్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి ఎనిమిదో వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించాలని వార్డు సభ్యులు, బిజెపి నాయకులు, మహిళలు యువత కోరారు



## నాలుగో వార్డులో బిరుదు కృష్ణ ఇంటింటా ప్రచారం

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**

నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బిరుదు రాధాకృష్ణ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాలుగవ వార్డు ఓటర్లను వేడుకున్నారు. గతంలో మా తండ్రిగారైన కీర్తిశేషులు బిరుదు రాజమల్లు, రాజకీయాలలో బిసి నాయకునిగా ఎదిగి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. తన తండ్రి స్వర్గీయ బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయ లక్షణాలను పునికి పుచ్చుకొని, గడచిన కాలంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా తన భార్య బిరుదు సమత మున్సిపల్ ప్రజలకు సేవలు అందించార ని తెలిపారు. నాలుగో వార్డును పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసి చూపించామని, నాలుగవ వార్డు ప్రజలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం తో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు పింఛన్లు విద్య వైద్యం ఉపాధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని స్పష్టం చేశారు. మరోసారి నాలుగవ వార్డు కౌన్సిలర్గా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలందరికీ జీవితాంతం రుణపడి సేవ చేస్తానని బిరుదు కృష్ణ ఓటర్లను అభ్యర్థించారు.



## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా!!

# సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి!!

❍ విజయ రమణారావు ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నా!!

❍ ఆరవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా!!!

❍ కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాకం సాయికిరణ్ ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :**

ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు నుండి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో కౌన్సిలర్ అభ్యర్థిగా మీ వ ు ం ు ద ు క ు వస్తున్నానని, సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి. ఆరవ అవార్డును ఉత్తమ వార్డుగా దిద్దుతానని కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్ బుధవారం ఇంటింట తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, మాట్లాడుతూ యువకుడిగా విద్యావంతునిగా సేవ చేయాలన్న లక్ష్యంతో మీ ముందుకు వస్తున్న భాకం సాయికిరణ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకొన్నారు. ఆరవ వార్డులో ప్రచారాన్ని ఉధృతం చేసి మహిళలను వృద్ధులను యువకులను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరెపల్లి హేమన్ రాజు, ఆరేపల్లి సోహన్ రాజు, కోట సమ్మయ్య, కోట శ్రీనివాస్, న్యాతరి దుర్గయ్య, ఓగుల రాజేందర్, గాదే సంపత్ రెడ్డి, కప్పల ప్రవీణ్, న్యాతరి శంకర్, కల్వల శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా ప్రచారం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**

మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని బుధవారం, ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. 15వ వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఇంటింటికి బొట్టు పెట్టి మహిళలను వేడుకున్నారు. 15వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తే రుణపడి ఉంటానని, 15వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు త్రాగునీరు తోపాటు వార్డులో విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని 15వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. మొదటిసారిగా మీ ఆశీర్వాదంతో 15వ వార్డు కౌన్సిలర్గా మీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పరి అంజలి అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రచారంలో యెయికంద్ల సరేందర్ గుర్రం కనకభూషణం పురం రమణతోపాటుబి ర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నేత్ర అవయవ, శరీరదానం మానవ మనుగడకు మహోపకారం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 05 (జనంసాక్షి):**

నేత్ర అవయవ, శరీరదానం మానవ మనుగడకు మహోపకారమని వీటీసీ మేనేజర్ కొత్తూర్ సురేష్‌బాబు అన్నారు. బుధవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియా ఎంవీటీసీలో నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీటీసీ మేనేజర్ హాజరై మాట్లాడారు. నేత్ర అవయవ శరీర దానాలు మానవ మనుగడకు మహోపకారమని తెలిపి వారందరికని దీనికి సహకరించాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అప్రెంటిషిప్ చేసే వారు 50మంది ముందుకు రాగా వారికి డోనార్ కార్డులు మేనేజర్ అందజేశారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చొడవరపు లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించి నేత్ర అవయవ శరీర దానాలు మానవ మనుగడకు మహోపకారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కౌన్ బనేగా బిచ్కుంద బాద్షా?

# ఇక సమరమే..

## 12 వార్డులలో పెరిగిన హీట్





**బిచ్కుంద ఫిబ్రవరి (జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు పార్టీ ఫిరాయింపులతో ఇబ్బందులు పడుతున్న పార్టీలకి రెబల్స్ బెడద మరింతగా ఇబ్బంది పెడుతోంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులు తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగడం తో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వార్డుల వారీగా ఆయా పార్టీల అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో, ప్రచారానికి కేవలం ఐదు రోజులే మిగిలి ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. వార్డుల్లోని ప్రతి గడపను తడుతూ ఓటర్ల ఆశీర్వాదం కోసం పాకులాడుతున్నారు. గడిచిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను పట్టణానికి తీసుకొచ్చామని అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పట్టణ సుందరీకరణ పనులే తమను గెలిపిస్తాయని వారు బలంగా నమ్ముతున్నారు. మా అభివృద్ధి పనులే మాకు ఓట్లు రాల్చుతాయి అనే నినాదంతో వారు ప్రజల్లోకి వెళ్తున్నారు.ఇక ఆయా పార్టీల నుంచి బీఫారం పొందిన అభ్యర్థులు, టికెట్ ఆశించి భంగపడ్డ వారు, రెబల్స్‌గా పోటీలోకి దిగిన అభ్యర్థులు, ప్రచారానికి ఐదు రోజులే ఉండడంతో ఉదయం నుంచి రాత్రి వరకు ఓటర్లను కలుస్తూ తీరిక లేకుండా గడుపుతున్నారు. పట్టణ వీధుల్లో పార్టీల పాటలు, ప్రచార వాహనాల సందడి మిన్నంటింది. సవాళ్లు, ప్రతిసవాళ్లతో ప్రధాన పార్టీల మధ్య సోషల్ మీడియా వేదికగా విమర్శల పర్వం కొనసాగుతోంది. ఏది ఏమైనా బిచ్కుంద మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఐదు రోజుల తర్వాత జరగబోయే ఈ సంగ్రామంలో పట్టణ ఓటరు ఎవరి వైపు నిలుస్తారో వేచి చూడాల్సిందే.




## నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్

- 12న జరిగే సార్వత్రిక సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి..
- సింగరేణి కార్మిక వర్గానికి జెఎసి నాయకుల పిలుపు..



**గోదావరిఖని, జనంసాక్షి:**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె లో సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతా రామయ్య, కచ్చకాయల సదానందం , తుమ్మల రాజిరెడ్డి, నూనె కొమురయ్య, ఐ.క్రిష్ణ, పెద్దపల్లి సత్యనారాయణ లు కార్మికులకు పిలుపు నిచ్చారు.
బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు గా మార్చిందని, ఇట్టి లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడం కోసం పరిశ్రమల యాజ మాన్యాలు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. కొత్త లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను హరిస్తాయని, కార్మిక వర్గం కు నష్టం జరిగే ఇట్టి లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చాయని కనుక సింగరేణి లో కూడా సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ కార్మిక సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, వై వి రావు, ఎం ఎ గౌస్, నరహరి , రాజమౌళి , వడ్డెపల్లి శంకర్, ఈదునూరి నరేశ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం సహకరించకపోయినా అభివృద్ధి పథకాలని కొనసాగిస్తున్నాం

◆భవిష్యత్తు తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి కృషి
◆చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



చొప్పదండి ,ఫిబ్రవరి 4 (జనం సాక్షి):
కేంద్రంలో ఉన్న బిజేపి సహకరించకపోయినా సీఎం గుండె ధైర్యం తోని అభివృద్ధి పథకాలని కొనసాగిస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ పనులని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మెట్ట నియోజకవర్గమైన చొప్పదండి కి నీటి వసతులు, కళాశాల ప్రారంభం ముఖ్యమంత్రి చేతుల మీద ఉంటుందన్నారు.రహదారులు, విద్యా, వైద్యంపై సీఎం పట్టుదలతో అభివృద్ధి చేస్తున్నారున్నారు. భవిష్యత్తు తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పనికిమాలిన విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకి గుణపాఠం చెప్పాలన్నారు. పంచాయతి ఎన్నికలో, ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ యాత్ర కొనసాగిందని, అభివృద్ధి చేసిన వారికి మునిసిపల్ ఎన్నికలో పట్టం కట్టండని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలంటే మాకు మునిసిపల్ ఎన్నికలలో అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గురువారం సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేస్తారన్నారు.పదేండ్ల బీఅర్ఎస్ కాలంలో సాగునీటి కొసం ఓటి నిర్మాణాలు కొసం భూమి పూజ చేసి వదిలేశరని,వరద కాలువకి ఓటి కాలువ నిర్మాణం చేసి ఇప్పుడు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి కాబోతుందన్నారు. కొండగట్టు దేవాలయానికి గత సీఎం కేసీఆర్ రూపాయి ఇవ్వలేదన్నారు. కొండగట్టు దేవాలయం మాస్టర్ ప్లాన్ రూపోందించి అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ స్కీం పెట్టిన ప్రజలకి ఉపయోగపడే స్కిం పెట్టడం కాంగ్రెస్ ఘనత అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ లీడర్లు పోలీసులను తిట్టడం ఎంతవరకు సభాబని, ఇంకా మూడేండ్లు ఉందని, మేము తొండలు ఎక్కియాలంటే ఎక్కియ్యలేమా అని పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ చదువుతున్న వ్యక్తి, ఐపిఎస్ చేసి దిగజారి రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు. బీఅర్ఎస్ మునిగిపోయే నావా అని, నాలుగు యూట్యూబ్ ఛానల్లే బీఅర్ఎస్ కి భజన చేస్తున్నాయన్నారు. వేల కోట్లు సంపాదించుకున్నళ్లే బీఅర్ఎస్ లో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ , కాంగ్రెస్ పార్టీ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అదనపు ఎన్నికల అధికారి,అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 91 99087 12421కు కాల్ చేసి ఫిర్యాదులు చేయ వచ్చని, కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిశీలిస్తూ, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## అదనపు కట్నం కొరకు వేధింపులు యువతి ఆత్మహత్య



**బోయినపల్లి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**
బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్ పల్లి గ్రామానికి చెందిన దొంతరవేణి నర్మద (28) అదనపు కట్నం వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. నర్మదకు ఐదేళ్ల క్రితం జగ్గరావుపల్లి గ్రామానికి చెందిన దొంతరవేణి నరేష్‌తో వివాహం కాగా, వారికి ఇద్దరు మగ పిల్లలు జన్మించారు.
వివాహమైన ఏడాది తర్వాత నుంచి అదనపు కట్నంగా రెండు లక్షలు తీసుకురావాలంటూ నరేష్ భార్య నర్మదను మానసికంగా, శారీరకంగా వేధించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పెద్దమనుషుల సమక్షంలో చర్చించి భార్యా పిల్లలను సక్రమంగా చూసుకుంటానని నరేష్ హామీ ఇచ్చినప్పటికీ వేధింపులు కొనసాగినట్లు తెలిపారు.
ఈ క్రమంలో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లేందుకు నర్మద తండ్రి ఊరుమడ్ల రాజయ్య ఖర్చులు భరించి నరేష్‌ను విదేశాలకు పంపినట్లు చెప్పారు. అయితే అక్కడికి వెళ్లిన తరువాత కూడా డబ్బులు పంపాలంటూ ఫోన్ ద్వారా నర్మదను వేధించడంతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురై, ఈనెల 3వ తేదీన మధ్యాహ్నం 2.00 నుంచి 3.00 గంటల మధ్య బోయిన్ పల్లి గ్రామంలోని తన తల్లిదండ్రుల ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై నర్మద తండ్రి ఫిర్యాదు మేరకు దొంతరవేణి నరేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# బోత్ ఆర్ నాట్ సేమ్



◆మా వాళ్లు గుణవంతులు .. వాళ్లు ధన వంతులు

◆మా వాళ్లు మీ కోసం కొట్లాడి జైలుకు పోతే...వాళ్లు కబ్జాలు చేసి జైలుకు వెళ్లారు..

◆ఎవరికి ఓట్లేసి గెలిపిస్తారో మీరే ఆలోచించుకుని తీర్పు ఇవ్వండి..

◆బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే వరదల్లా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా..

◆కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదల్లా నిధులు తెచ్చే బాధ్యత తీసుకు వస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను గెలిపిస్తే మీ ఇండ్లలోకి వరద నీళ్లు వస్తాయే తప్ప అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీ పక్షాన పోటీ చేసే అభ్యర్థులు గుణవంతులైతే, కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ధనవంతులు, మా వాళ్లు (బీజేపీ) మీ సమస్యలపై పోరాటం చేసి జైలుకు పోతే, ఆ పార్టీల నాయకులు కబ్జాలు, దోపిడీలు చేసి జైలు కెళ్లారు. బోత్ ఆర్ నాట్ సేమ్ అని తనదైన శైలిలో చెప్పారు. బుధ వారం రోజు సాయంత్రం కరీంనగర్ లోని రాంనగర్ సత్యనారాయణ స్వామి గుడి వద్ద తొలుత 46, 47 డివిజన్ల అభ్యర్థులు అఖిల్ గౌడ్, గాజె రమా శివరాం పక్షాన, అనంతరం కమాన్ చౌరస్తా వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో 38, 56, 57 డివిజన్ల అభ్యర్థులు దేవసాని సరస్వతి, తాటి ప్రభావతి, కొలిపాక రమ్యశ్రీ పక్షాన ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్ల బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, సీనియర్ నాయకులు నల్లాల ఓదేలు, ప్రమోద్ రావు, యువ క్రాంతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. సంజయ్ మాట్లాడుతూ... ఇక్కడ రమా సత్యనారాయణ స్వామి టెంపుల్ నుండి సంతోష్ నగర్, పారమిత స్కూల్, జ్యోతి నగర్, భాగ్యనగర్ సాయిబాబా టెంపుల్ ఏరియా రోడ్లు, హైమాస్ట్ లైట్ మొదలు ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులన్నీ స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించినవే, టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు, అవతల ఉన్న ఎల్ఎండి బైపాస్ రోడ్డును సైతం కేంద్రం ఇచ్చిన 30 కోట్లతో ఆధునికరించినం అని,ఇట జాతీయ రహదారి కనెక్టింగ్ రోడ్డు, అటు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఇటు సిరిసిల్ల బైపాస్ రోడ్డు వరకు రూపాయల 10 కోట్ల కేంద్ర నిధులతోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, కేంద్ర పైసలతోనే సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసినం అని,అమృత్ 1 ద్వారా కేంద్రం 132 కోట్లు ఇస్తే ఆ పైసలతోనే మార్క్ ఫెడ్ దగ్గర కొత్త రిజర్వాయరు ను నిర్మించినం, గతంలో డైలీ ఇంటికి నీళ్లు వచ్చేవి, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల దినం తప్పించి దినం నీళ్లు వస్తున్నయ్ అని కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే, ప్రతినిత్యం తాగునీటి సరఫరా అందిస్తాం మన్నారు. 46 డివిజన్లో ఆశించిన అభివృద్ధి జరగలేదని, అఖిల్ గౌడ్ యాక్టివ్, అఖిల్ తోపాటు 47వ డివిజన్ అభ్యర్థిని గాజ రమను, 38వ డివిజన్ దేవసాని సరస్వతి, 56వ డివిజన్ తాటి ప్రభావతి, 57వ డివిజన్ కొలిపాక రమ్యశ్రీలను భారీ మెజారిటీతో గెలిపిస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేయిస్తానని, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఇక్కడ సత్య నారాయణ ఆలయంలో అన్నీ రాజకీయాలే నడుస్తున్నయ్ అని పూజలు చేయనీయరు, ఆధిపత్య పోరుతో నలిగిపోతోందని, ఈ ఆలయానికి రావాలంటే ప్రజలు భయపడు తున్నారు. నేను కూడా రాలేదన్నారు. నేను మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించిన, అమ్మవారే అన్నీ, ఆ ఆలయానికి ఛైర్మన్ ఉండరు, హుండీలు ఉండవు, మేమంతా అమ్మవారి సేవకులే, ఆలయం కడితే చందాలు వసూలు చేయను, బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే సత్యానారాయణ స్వామి ఆలయం వద్ద ధ్వజ స్తంభం కట్టిస్తా, ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.



## పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపై సూచనలు చేసిన అదనపు చేసిన కలెక్టర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనంసాక్షి)**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం కళాభారతి భవన్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, కలెక్టర్ విక్టర్ ఎన్నికల నిబంధనల పై విస్తృతంగా సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని, రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్‌లో బిల్లులు, వోచర్లు, రసీదులతో సహా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ఖర్చుల ఖాతాలను వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాల్సిందిగా తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుండి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్లలో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ , ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు లేదా ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. మోడల్ కోడ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఫలితాలు ప్రకటించిన తర్వాత చట్టబద్ధమైన వ్యవధిలోపు ఎన్నికల వ్యయ ఖాతాల తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలపై ఏవైనా సందేహాలుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో, కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, అకౌంట్స్ విభాగం సిబ్బంది, తహసీల్దార్ కామారెడ్డి లతో పాటు పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపల్లి లో గ్రామ మహిళా సమైక్య భవనానికి భూమి పూజ

**వీణవంక ఫిబ్రవరి 4.(జనం సాక్షి)**

వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి10 లక్షలు రూపాయలు మంజూరు అవ్వగా బుధవారం రోజు గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్,సీసీ తిరుపతి వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో 'బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన' ప్రత్యేక ప్రదర్శన



**మెట్ పల్లి, ఫిబ్రవరి 4(జనంసాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ హాజరై జరిగిన 'బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన' కార్యక్రమ ప్రత్యేక ప్రదర్శనను బుధవారం మెట్ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని మఠంవాడలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని వార్డుల నుండి సుమారు 500 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఉపన్యాసాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ అమ్దాపూర్ రాజేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఊర్లో కోతులే.. దారిలో కోతులే..

### ఇబ్బంది పడుతున్న రైతులు వాహనదారులు..

**చిగురుమామిడి ఫిబ్రవరి4(జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో కోతల బెడదతో రోజురోజుకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఊరిలోకి వచ్చే దారిలో అడ్డంగా ఉండి బయట వస్తు వెళ్లి వారి పైన దాడి చేస్తున్నా కోతులు. రైతులు పంట చేనులకు వెళ్లాలన్నా ప్రజలు పనుల మీద వేరే గ్రామానికి వెళ్లాలన్న గ్రామంలో కోతులతో ఇళ్లల్లో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామ ప్రజలు రైతులు వాహనదారులు గ్రామ పాలకవర్గాన్ని కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా చెప్పుకునే నాథుడు లేక ఇబ్బందులకు గురైనము ఇప్పుడు అన్న గ్రామ పాలకవర్గం కోతుల బేడాద నుండి ప్రజలకు ఉపశమనం కలుగుతుందా అన్న ప్రశ్నలు గ్రామ ప్రజల నోట వినిపిస్తున్నాయి. పాలక అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ




**మంథని, (జనంసాక్షి):**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని రచ్చపల్లి ఓల్డ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ సాంక్షన్ అయినందున తెలంగాణ ప్రభుత్వం నుండి పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులకు బుధవారం యూనిఫామ్, బెల్ట్, షూ సర్పంచ్ కన్నవేన స్వప్న శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , పాఠశాల హెచ్ఎం హేమలత, సిఆర్పి సుప్రజ, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ సాయి ప్రసన్న, సుమలత, మమత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసినన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు..



**ముత్తారం ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ముత్తారంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, విభాగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రత్యేకంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉత్సాహభరితంగా సాగి క్రీడాభిమాను లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ పాల్గొని మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పడటమే కాక మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో ముత్తారం మండల ప్రతిష్ఠను పెంచుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపొందిన విజేతలకు బహుమతులకు, సర్టిఫికెట్లు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడా కమిటీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.